TELANGANA RISING 2047
RNI.No. TELTEL/2010/32434
# అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక
సంపుటి :12 సంచిక : 68 | బుధవారం 08 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## డిజిటల్ గవర్నెన్స్‌తో పారదర్శక
# పరిపాలన అందిస్తాం

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో ఈరోజు(మంగళవారం) ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. డిజిటల్ గవర్నెన్స్ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసి, అవసరమైన చట్టాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పరిపాలన వ్యవస్థను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేస్తూ ముందుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.



- పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేస్తూ ముందుకెళ్లాలని దిశానిర్దేశం
- సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్
- డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తిస్థాయి కసరత్తు చేసేందుకు ఒక కమిటీ
- 100 రోజుల్లో ఆ కమిటీకి నివేదిక సమర్పించి ఒక కొలిక్కి తీసుకురావాలి
- జీతాలు చెల్లించని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలపై కఠిన చర్యలు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



2 లో..

సిరియాలో భారీ పేలుడు..
## ఫ్రాన్స్ అధ్యక్షుడికి తప్పిన ముప్పు



డెమాస్కస్,

సిరియా రాజధాని డమాస్కస్( నగరంలో ఇవాళ (మంగళవారం) భారీ పేలుడు సంభవించింది. సిరియాలో తలెత్తిన చరిత్రాత్మక రాజకీయ మార్పుల తర్వాత, మాజీ అధ్యక్షుడు బషర్ అల్-అసద్ పతనం అనంతరం అక్కడి పర్యటనకు వచ్చిన మొట్టమొదటి ప్రముఖ యూరోపియన్ యూనియన్ (జుఖ) దేశాధినేతగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ రికార్డు సృష్టించారు. అయితే, ఆయన పర్యటన సాగుతున్న తరుణంలోనే ఈ పేలుడు సంభవించడం తీవ్ర కలకలం రేపింది.



మస్క్ ఇక ట్రిలియనీర్ కాదు..
## స్పేస్ ఎక్స్ షేర్ల భారీ పతనమే కారణం..

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ట్రిలియనీర్ హోదాను కోల్పోయారు. చరిత్రలోనే అతి పెద్ద ఐపీఓగా సంచలనం సృష్టించిన స్పేస్ ఎక్స్ షేర్లు భారీగా పడిపోవడంతో మస్క్ సంపద ట్రిలియన్ డాలర్ల దిగువకు చేరింది. ప్రస్తుతం ఆయన నికర ఆస్తుల విలువ సుమారు 992 నుంచి 997 బిలియన్ డాలర్ల మధ్యకు వచ్చేసింది.

2



సీఎం విజయ్‌కి మద్రాసు
## హైకోర్టు నోటీసులు

తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ఎన్నికల విజయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను మద్రాస్ హైకోర్టు విచారణకు స్వీకరించింది. క్రీడా శాఖ మంత్రి ఆదవ్ అర్జున సాధించిన విజయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కూడా జస్టిస్ వీ లక్ష్మీనారాయణన్ ఏకసభ్య ధర్మాసనం విచారణకు స్వీకరించింది. పిటిషన్లలో ఉన్న కొన్ని సాంకేతిక లోపాలను వారం రోజుల్లోగా సరిదిద్దాలని హైకోర్టు పిటిషనర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

2

సింగరేణికి కేంద్రం పూర్తి
## సహాయ సహకారాలు



దేశాభివృద్ధి విషయంలో సహకార సమాఖ్య విధానంతో అన్ని రాష్ట్రాలు కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్(ూజజూ) అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లుగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు.

2



## హైదరాబాద్‌లో దారుణం.. భర్తను చంపి పూడ్చిపెట్టిన భార్య

వార్త 2లో

బీఎల్‌వోలను ఎంఐఎం,
## కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారు

బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని(జజూ) ఆ పార్టీ బృందం కలిసింది. ఈ సందర్భంగా ూ×= విషయంలో ఎంఐఎం పార్టీ వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదని రాంచందర్ రావు ఫిర్యాదు చేశారు. ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సీఈవోను కోరారు. ఎంఐఎం, కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని తెలిపారు.

2



## స్మగ్లర్లపై కఠిన చర్యలు.. డీజీపీ సీవీ ఆనంద్ వార్నింగ్

2

పోలీస్ వ్యవస్థలో అవినీతిని నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. ప్రలోభాలకు లొంగవద్దని సిబ్బందిని కోరుతున్నామని అన్నారు.



టీఆర్ఎస్ పార్టీ పేరుపై
## కవితకు ఢిల్లీ హైకోర్టులో ఊరట..

2

టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) పార్టీ పేరు కేటాయింపు వివాదంలో కల్వకుంట్ల కవితకు ఢిల్లీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది.



# మస్క్ ఇక ట్రిలియనీర్ కాదు.. స్పేస్ ఎక్స్ షేర్ల భారీ పతనమే కారణం..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ట్రిలియనీర్ హోదాను కోల్పోయారు. చరిత్రలోనే అతి పెద్ద ఐపీఓగా సంచలనం సృష్టించిన స్పేస్ ఎక్స్ షేర్లు భారీగా పడిపోవడంతో మస్క్ సంపద ట్రిలియన్ డాలర్ల దిగువకు చేరింది. ప్రస్తుతం ఆయన నికర ఆస్తుల విలువ సుమారు 992 నుంచి 997 బిలియన్ డాలర్ల మధ్యకు వచ్చేసింది. అయినప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా మస్క్ కొనసాగుతున్నారు జూన్‌లో స్పేస్‌ఎక్స్ ఐపీఓ భారీగా విజయవంతమైంది. ఒక్కో షేరుకు 135 డాలర్ల ప్రారంభ ధరను నిర్ణయిస్తూ, దాదాపు 75 బిలియన్ డాలర్లను సమీకరించేందుకు సంస్థ ప్రణాళిక వేసింది. తొలి రోజున స్పేస్ ఎక్స్ షేర్లు ఒక్కొక్కటి 150 డాలర్ల వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టి ఆ తర్వాత మరింత పైకి వెళ్లాయి. దీంతో మస్క్ ప్రపంచ తొలి ట్రిలియనీర్‌గా నిలిచారు. మస్క్ వ్యక్తిగత సంపద 1.2 ట్రిలియన్ డాలర్లను దాటి, ఆర్థిక చరిత్రను తిరగరాసింది. అయితే ఆ ఉత్సాహం ఎక్కువకాలం నిలవలేదుజులై ప్రారంభం నుంచి స్పేస్ ఎక్స్ షేర్లు కిందికి రావడం మొదలైంది. గరిష్ఠ స్థాయి నుంచి 30 శాతానికి పైగా పడిపోయాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువలో వందల బిలియన్ డాలర్లు ఆవిరయ్యాయి. ఈ ప్రభావం నేరుగా మస్క్ వ్యక్తిగత సంపదపై పడటంతో ఆయన ట్రిలియన్ డాలర్ల మార్కును కోల్పోయారుఐపీఓ తర్వాత స్పేస్ ఎక్స్ షేర్లు వేగంగా పెరగడంతో పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. అలాగే కంపెనీ విలువపై ఆందోళనలు పెరగడం, అధిక విలువల వద్ద కొనుగోళ్లపై జాగ్రత్తలు పెరగడం వంటి అంశాలు షేర్ల పతనానికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. అయినప్పటికీ దీర్ఘకాలంలో స్పేస్ ఎక్స్ సంస్థ మంచి లాభాలనే అందించగలదనే అంచనాలు వెలువడుతున్నాయి.

# సీఎం విజయ్‌కి మద్రాసు హైకోర్టు నోటీసులు

ఇంటర్‌నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ఎన్నికల విజయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను మద్రాస్ హైకోర్టు విచారణకు స్వీకరించింది. క్రీడా శాఖ మంత్రి ఆదవ్ అర్జున సాధించిన విజయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కూడా జస్టిస్ వీ లక్ష్మీనారాయణన్ ఏకసభ్య ధర్మాసనం విచారణకు స్వీకరించింది. పిటిషన్లలో ఉన్న కొన్ని సాంకేతిక లోపాలను వారం రోజుల్లోగా సరిదిద్దాలని హైకోర్టు పిటిషనర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సాంకేతిక ప్రక్రియ పూర్తయిన తర్వాత సీఎం విజయ్, మంత్రి ఆదవ్ అర్జునకు 3 వారాల గడువిస్తూ రిజిస్ట్రీ నోటీసులు జారీ చేయనున్నారు.ఎన్నికల పిటిషన్ల విచారణను అత్యంత వేగంగా.. ఆరు నెలలలోపే పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి స్పష్టం చేశారు. కాగా, నామినేషన్ అఫిడవిట్‌లో పెండింగ్ కేసుల వివరాలు దాచారని, ఎన్నికల ఖర్చులను పూర్తిగా చూపలేదని విజయ్‌పై డీఎంకే అభ్యర్థి ఇనిగో ఇరుదయరాజ్ ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారంలో చట్ట విరుద్ధంగా చిన్నపిల్లలను ఉపయోగించుకున్నారంటూ ఇనిగో తన పిటిషన్‌లో ప్రస్తావించారు. విజయ్ విజయాన్ని రద్దు చేసి తనను విజేతగా ప్రకటించాలని, అలాగే తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గ ఉపఎన్నికపై స్టే విధించాలని డీఎంకే అభ్యర్థి ఇనిగో కోరారు.

# సింగరేణికి కేంద్రం పూర్తి సహాయ సహకారాలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశాభివృద్ధి విషయంలో సహకార సమాఖ్య విధానంతో అన్ని రాష్ట్రాలు కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్(రాజజూ) అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లుగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. 39 వర్కింగ్ మైన్స్‌లో 21 అండర్ గ్రౌండ్ మైన్స్, 18 ఓపెన్ కాస్ట్ మైన్స్ ఉన్నాయని.. సుమార్ 6 నుంచి 8 జిల్లాల్లో సింగరేణి బొగ్గు గనులు విస్తరించి ఉన్నాయని అన్నారు. లక్షలాది ప్రజల గుండెచప్పుడు సింగరేణి అని వెల్లడించారు.సింగరేణికి సంబంధించిన మేజర్ మైనింగ్ ప్రాజెక్టుల ఎన్విరాన్‌మెంటల్, ఫారెస్ట్ క్లియరెన్స్‌లను వేగవంతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలోనూ సింగరేణి కార్మికులు భాగస్వాములయ్యారని తెలిపారు. కార్మికుల ధైర్యాన్ని తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరన్నారు. ఒడిశాలో నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి వచ్చేలా కృషి చేసినట్లు తెలిపారు. సింగరేణి పురోగతికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణతో పాటుగా ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు గనుల వేలంలో పాల్గొనేలా సింగరేణి ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లో సుమారు 340 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్నాయన్నారు. 30 నుంచి 35 సంవత్సరాలకు సరిపోయే బొగ్గు ఉందని తెలిపారు. ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం సింగరేణికి లభించిందని.. దీని వల్ల సింగరేణికి సుమారు రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉందన్నారు.సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గనులు కేటాయించామని కిషన్ రెడ్డి తెలిపారు. తాడిచర్ల-2 బొగ్గు గనులపై తుది నిర్ణయం తీసుకున్నామన్నారు. దాదాపు 182 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్న ఈ బ్లాక్ ద్వారా.. ఏటా 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుందన్నారు. దాదాపు 40 నుంచి 50 ఏళ్ల పాటు ఈ గని నుంచి బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని చెప్పుకొచ్చారు. దీని ద్వారా మొత్తంగా రూ.64,000 కోట్లకు పైగా రెవెన్యూ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. నేరుగా సింగరేణికి ఈ గని ఇవ్వడం ద్వారా ఆక్షన్ ప్రీమియం చెల్లింపు లేని కారణంగా ఆ సంస్థకు కనీసం రూ.2,550 కోట్లు మిగులుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి రాయల్టీ సహా వివిధ మార్గాల్లో దాదాపు రూ.16 వేల కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో దారుణం.. భర్తను చంపి పూడ్చిపెట్టిన భార్య

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

నగరంలోని మియాపూర్‌లో దారుణం జరిగింది. కట్టుకున్న భర్తను ప్రియుడితో కలిసి భార్య అత్యంత కిరాతకంగా హత్య చేసింది. ఆ తరువాత భర్త కనిపించడం లేదంటూ గతేడాది నవంబర్‌లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసుగా నమోదు చేసిన మియాపూర్ పోలీసులు.. దర్యాప్తు చేపట్టగా అసలు నిజాలు బయటకు వచ్చాయి. ఏడు నెలల తర్వాత ఈ కేసులో భార్యే హంతకురాలిగా పోలీసులు తేల్చారు. భర్తను భార్యే హత్య చేసి ఆపై కనపించడం లేదంటూ నాటకం ఆడినట్లు పోలీసులు గుర్తించారు. దర్యాప్తులో భాగంగా భార్య కాల్ రికార్డ్స్‌ను, సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. ఈ క్రమంలో ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు.భర్తను చంపి మృతదేహాన్ని మహారాష్ట్ర బోర్డర్ వరకు తరలించి పూడ్చిపెట్టినట్లు పోలీసులు తెలిపారు. స్థానిక పోలీసుల సహాయంతో మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడు వెంకటేష్(45)గా గుర్తించారు. తన ప్రేమ వ్యవహారానికి భర్త అడ్డుగా ఉన్నాడనే కారణంతో వెంకటేష్‌ను హత్య చేసినట్లు పోలీసుల విచారణలో భార్య అంగీకరించింది. ప్రస్తుతం నిందితురాలిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆమె ప్రియుడిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ప్రియుడి కోసం కట్టుకున్న భర్తను భార్య హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# డిజిటల్ గవర్నెన్స్‌తో పారదర్శక పరిపాలన అందిస్తాం

### పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేస్తూ ముందుకెళ్లాలని దిశానిర్దేశం

### సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్

### డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తిస్థాయి కసరత్తు చేసేందుకు ఒక కమిటీ

### 100 రోజుల్లో ఆ కమిటీకి నివేదిక సమర్పించి ఒక కొలిక్కి తీసుకురావాలి

### జీతాలు చెల్లించని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలపై కఠిన చర్యలు

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో ఈరోజు(మంగళవారం) ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. డిజిటల్ గవర్నెన్స్ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసి, అవసరమైన చట్టాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పరిపాలన వ్యవస్థను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేస్తూ ముందుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని సీఎం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు అందించేందుకు వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. వివిధ విభాగాల్లోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను డిజిటలైజ్ చేయాలని నిర్దేశించారు. డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తిస్థాయి కసరత్తు చేసేందుకు ఒక కమిటీని నియమిస్తున్నట్లు తెలిపారు. 100 రోజుల్లో ఆ కమిటీకి నివేదిక సమర్పించి ఒక కొలిక్కి తీసుకురావాలని ఆదేశించారు. ప్రభుత్వం చెల్లింపులు చేసినా సమయానికి ఉద్యోగులకు జీతాలు చెల్లించని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.




# బీఎల్‌వోలను ఎంఐఎం, కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారు: రాంచందర్‌రావు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని(జజుూ) ఆ పార్టీ బృందం కలిసింది. ఈ సందర్భంగా ూ×= విషయంలో ఎంఐఎం పార్టీ వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదని రాంచందర్ రావు ఫిర్యాదు చేశారు. ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సీఈవోను కోరారు. అనంతరం బీజేపీ తెలంగాణ చీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. పలు ప్రాంతాల్లో బీఎల్‌వో(దీూ)లను ఎంఐఎం, కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని తెలిపారు. ఇంటింటికీ వెళ్లకుండా బీఎల్‌ఓలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పలువురు ఓటర్లకు ఫారాలు అందడం లేదని రాంచందర్ రావు తెలిపారు. తెలుగు ఫారాలతో ఇతర రాష్ట్రాల ఓటర్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. హైదరాబాదే కాకుండా అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఇంగ్లీషు ఫారాలు అందించాలని కోరినట్లు తెలిపారు. ఓటర్ల జాబితా లోపాలపై చర్యలు తీసుకోవాలని సీఈవోను కోరినట్లు రాంచందర్‌రావు పేర్కొన్నారు.

# స్మగ్లర్లపై కఠిన చర్యలు.. డీజీపీ సీవీ ఆనంద్ వార్నింగ్

ఖమ్మం జిల్లా, అన్వేషనేత్రం ప్రతినిధి

పోలీస్ వ్యవస్థలో అవినీతిని నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. ప్రలోభాలకు లొంగవద్దని సిబ్బందిని కోరుతున్నామని అన్నారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం జిల్లాలో డీజీపీ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఖమ్మం కమిషనరేట్‌లో సిబ్బంది పనితీరుపై సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాల పర్యటనలో భాగంగా ఖమ్మం కమిషనరేట్‌కి వచ్చానని తెలిపారు. ఖమ్మం తెలంగాణ రాష్ట్రానికి ముఖద్వారంగా ఉందని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణపై సమీక్షించానని పేర్కొన్నారు.

### ఏఐపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం..

గత మూడేళ్లుగా జరుగుతున్న నేరాలపై సమీక్షించామని డీజీపీ తెలిపారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నామని చెప్పారు. 6500 మంది అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించామని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించామని అన్నారు. ప్రతి రోజూ 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సిబ్బంది పనిభారంపై చర్చించామని చెప్పుకొచ్చారు. ఏఐపై సిబ్బందికి ప్రత్యేకమైన శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. మాదకద్రవ్యాలపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు.

### ప్రత్యేక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌ను తీసుకువస్తున్నాం..

స్మగ్లర్లపై చాలా కఠినంగా చర్యలు తీసుకుంటామని డీజీపీ హెచ్చరించారు. ఛత్తీస్‌ఘడ్, ఏపీ, ఒడిశా రాష్ట్రాల నుంచి ఫెడ్లర్లు వస్తున్నారని అన్నారు. సరిహద్దుల్లో గట్టి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సైబర్ క్రైంపై గట్టి నిఘా ఉంచామని వెల్లడించారు. సోషల్ మీడియాలో అసాంఘిక కార్యకలాపాలను ప్రచారం చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ బ్యూరో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. ట్రాఫిక్ సిస్టమ్‌ను మెరుగుపరిచేందుకు ప్రత్యేక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌ను తీసుకువస్తున్నామని వెల్లడించారు. హైవేలపై అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వాహనాలను పార్కింగ్ చేస్తున్నారని.. దీనివల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

# టీఆర్ఎస్ పార్టీ పేరుపై కవితకు ఢిల్లీ హైకోర్టులో ఊరట..

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) పార్టీ పేరు కేటాయింపు వివాదంలో కల్వకుంట్ల కవితకు ఢిల్లీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. టీఆర్ఎస్ పేరును కేటాయించడం సాధ్యం కాదంటూ కేంద్ర ఎన్నికల సంఘం (జుజ×) ఈ ఏడాది మే 12, జూన్ 23 తేదీల్లో నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై వారం రోజుల్లో సమాధానం ఇవ్వడానికి కవితకు అవకాశం కల్పిస్తూ ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఎన్నికల సంఘం నోటీసులకు ఇప్పటివరకు స్పందించని కవిత.. నేరుగా ఈరోజు(మంగళవారం) ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం వారం రోజుల్లో కవిత తన అభిప్రాయాలను తెలిపిన తర్వాత వ్యక్తిగతంగానూ ఆమె వాదనలు విని తుది నిర్ణయం తీసుకోవాలని ఈసీకి హైకోర్టు సూచించింది. విచారణ సందర్భంగా ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కీలక అంశాలను కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికే టీఆర్ఎస్ పేరుతో పోలిక ఉన్న రెండు రాజకీయ పార్టీలు నమోదై ఉన్నందున అదే పేరును కవితకు కేటాయించడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. అంతేకాకుండా టీఆర్ఎస్ పేరుపై వెయ్యికి పైగా అభ్యంతరాలు వచ్చాయని, గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ఎవరికీ వ్యక్తిగతంగా వాదనలు వినడానికి అవకాశం ఇవ్వలేదని కోర్టుకు వివరించారు. టీఆర్ఎస్ పేరును కేటాయించడం సాధ్యం కాదని ఇప్పటికే కవితకు స్పష్టం చేసినట్లు ఈసీ తరఫు న్యాయవాది తెలిపారు.మరోవైపు కవిత తరఫు న్యాయవాది మాత్రం టీఆర్ఎస్ పేరును ఆమెకు కేటాయించాలని కోర్టులో వాదనలు వినిపించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నోటీసుల నేపథ్యంలో కవితకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వకుండానే ప్రతికూల నిర్ణయం తీసుకోవడం సముచితం కాదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరు పక్షాల వాదనలు విన్న ఢిల్లీ హైకోర్టు వారం రోజుల్లో కవిత అభిప్రాయాలను తెలిపిన తర్వాత వ్యక్తిగతంగానూ ఆమె వాదనలు విని తుది నిర్ణయం తీసుకోవాలని ఈసీకి ఢిల్లీ హైకోర్టు సూచించింది.

# జాతీయ వారసత్వ సంపదగా ములుగు జిల్లా పాలంపేట శివాలయం..

ములుగు,

జిల్లా చారిత్రక వైభవానికి మరో అంతర్జాతీయ గుర్తింపు దక్కింది. ప్రపంచ ప్రసిద్ధ రామప్ప దేవాలయానికి అత్యంత సమీపంలో ఉన్న పాలంపేట శివాలయానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాధాన్యత హోదా కల్పించింది. ఈ ప్రాచీన ఆలయాన్ని జాతీయ వారసత్వ సంపదగా గుర్తిస్తూ కేంద్ర సాంస్కృతిక శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ కట్టడం ఇప్పటివరకు సరైన నిధులు, పర్యవేక్షణ లేక వెలుగులోకి రాలేకపోయింది. అయితే కేంద్రం తాజాగా తీసుకున్న నిర్ణయంతో ఈ ఆలయ రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. ఈ అధికారిక ప్రకటనతో పాలంపేట శివాలయం ఇకపై పూర్తిగా భారతీయ పురావస్తు శాఖ ఆధీనంలోకి వెళ్లనుంది. దీంతో పాటు, నేషనల్ మాన్యుమెంట్స్ అథారిటీ ప్రత్యేక పర్యవేక్షణలో ఈ ఆలయ రక్షణ చర్యలు కొనసాగనున్నాయి. ఆలయ నిర్మాణ శైలి దెబ్బతినకుండా, పురాతన కట్టడాల పరిరక్షణ చట్టాల ప్రకారం ఇక్కడ అభివృద్ధి పనులు జరగనున్నాయి. రామప్ప దేవాలయాన్ని సందర్శించే పర్యాటకులు, భక్తులకు ఈ పాలంపేట శివాలయం కూడా ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక, చారిత్రక కేంద్రంగా మారబోతోంది. ఈ ప్రాంతంలో పర్యాటక రంగం మరింత వృద్ధి చెంది, స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారి రేపటి పర్యటన వివరాలు..



08-07-2026 బుధవారం

ఉదయం 08:30 గంటలకు
రాయపర్తి మండలం కేశవాపురం గ్రామంలో మహిళ సమైక్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు..

ఉదయం 09:00 గంటలకు
రాయపర్తి మండలం కొలనుపల్లి గ్రామంలో మహిళ సమైక్య భవనభవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు..

ఉదయం 09:30 గంటలకు
రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో మహిళ సమైక్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు..

ఉదయం 09:45 గంటలకు
కొండూరు గ్రామంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుల గిరగాని రాజు గారి తండ్రి గారిని పరామర్శ చేయనున్నారు..

ఉదయం 10:00 గంటలకు
రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలోమహిళ సమైక్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు..

ఉదయం 10:30 గంటలకు
రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో మహిళ సమైక్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు..

ఉదయం 11:00 గంటలకు
రాయపర్తి మండలం మోరిపిరాల గ్రామంలో మహిళ సమైక్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.. ఉదయం 11:15 గంటలకు
రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో మహిళ సమైక్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న

# మాదిగ దండోరా ఉద్యమం మాదిగల యొక్క ఆత్మ గౌరవాన్ని పెంచింది

. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ గారి ఆదేశానుసారం సూర్యపేట జిల్లా యువసేన జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో 32వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు కోదాడ హరిజనవాడలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ గారు హాజరై

1994 జులై 7ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో మొదలైన దండోరా ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా ఏర్పడి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధనకై అనేక ఉద్యమాలు చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించే క్రమంలో ఎంతోమంది అమరులైనారు వారి



త్యాగఫలమే ఈరోజు వర్గీకరణ ఫలాలు అందుకోవడం. సమాజంలో మాదిగల పట్ల ప్రభుత్వ నిర్ణయాలను ఎండగడుతూ ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేసినది మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి. ఆరోగ్యశ్రీ మరియు దళితులపై దాడులు జరిగినప్పుడు దళిత మహిళలు అత్యాచారాని కి గురైనప్పుడు ప్రశ్నించడం ఎదురు తిరగడం. కుల వివక్షతకు గురైనప్పుడు తిరగబడి మాదిగలకు న్యాయం జరిగేంత వరకు ముందుండి నడిచిన ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కలకొండ ఆదినారాయణ . జిల్లా నాయకులు బొల్లె పోగు స్వామి .కందుకూరి నాగేశ్వరరావు. నారకట్ల ప్రసాద్. మరియు పిడమర్తి బాబురావు. ఏర్పుల చిన్ని. కందుల విజయ్. సోమపంగు శ్రీను బొల్లెబోగు చంటి. చింతా వినయ్ కర్ల సతీష్. కుడుముల వినయ్. టైగర్ గోపి. నవీన్. రాజేష్. మధు. తదితరులు పాల్గొన్నారు



# మాదిగ హక్కుల దండోరా గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ రక్షణ సేన కన్వీనర్‌గా జన్ను నరేందర్: డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల



**హనుమకొండ జిల్లా కాకాజీ కాలనీ జూలై 7 :**

మాదిగ హక్కుల దండోరా గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ రక్షణ సేన కన్వీనర్‌గా జన్ను నరేందర్‌ను రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు సునీల్ మాదిగ గారి ఆదేశాల మేరకు నియమించారు.ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, మాదిగలపై ఎక్కడ అన్యాయం జరిగినా, ఎక్కడ దౌర్జన్యం జరిగినా, ఎక్కడ హక్కులు కాలరాయబడినా మాదిగ హక్కుల దండోరా మౌనంగా ఉండదన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 డివిజన్లలో మాదిగలకు ఏ కష్టం వచ్చినా రక్షణ సేన అండగా నిలిచి, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు.జన్ను నరేందర్ మాట్లాడుతూ, మాదిగ సమాజంపై దాడులు, అవమానాలు, వివక్ష, హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరిగినా వెంటనే స్పందించి, బాధితులకు అండగా నిలబడటమే రక్షణ సేన లక్ష్యమన్నారు. సమాజ గౌరవం, హక్కుల రక్షణ కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

# పెట్టుబడుల కోసం పలువురితో వరుస భేటీలు

**అమరావతి,**

దక్షిణ కొరియా పర్యటనలో ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ బిజీబిజీగా ఉన్నారు. ఏపీలో పెట్టుబడులే లక్ష్యంగా ప్రముఖ పారిశ్రామికవేత్తలతో వరుసగా భేటీ అయి చర్చలు జరుపుతున్నారు. ఇందులో భాగంగా షూఆల్స్ ఛైర్మన్ లీ చియాంగ్-గెన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలో షూఆల్స్ పాదరక్షల యూనిట్ పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో ఆర్ అండ్ డీ, ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని షూఆల్స్‌కు మంత్రి ఆహ్వానం పలికారు. ఏపీని రిటైల్, డిస్టిబ్యూషన్ హబ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మంత్రి లోకేశ్ విజ్ఞప్తిపై షూఆల్స్ ఛైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ.. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామన్నారు. ఏపీలో రూ.300 కోట్లతో షూఆల్స్ యూనిట్ ఏర్పాటు కానుంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి లభించనుంది. సోలమ్ గ్రూప్ గ్లోబల్ ఆపరేషన్స్ ఆఫీసర్ జీగాబ్ హాతో మంత్రి భేటీ అయ్యారు. శ్రీసిటీలో సోలమ్ యూనిట్ నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీసిటీలో ఎలక్ట్రానిక్ షెల్ఫ్ లేబుల్స్ తయారీ విస్తరణకు మంత్రి ఆహ్వానించారు. శ్రీసిటీ ఎ÷-లాంట్ పనులు వేగవంతం చేస్తామని సోలమ్ సంస్థ పేర్కొంది. రూ.338 కోట్లతో శ్రీసిటీలో సోలమ్ ఈవీ ఛార్జర్ యూనిట్ నిర్మాణం జరగనుంది. ఆపై సాఫ్ట్-ఈపీఐ సీఈవో సుంగ్ మిన్ హ్వాంగ్, సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ ఇన్-సుంగ్ చోతో మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో మైక్రో ఎల్ఈడీ డిస్‌ప్లే మెటీరియల్ హబ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. తిరుపతి ఐఐటీ సహకారంతో అడ్వాన్స్‌డ్ ఎపిటాక్సీ సెంటర్‌కు ఆహ్వానం పలికారు.





# సీత్లా పీత్లా పండుగ శుభాకాంక్షలు

వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి, పశువులు--ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ గిరిజన బంజారా సోదరులు ప్రతియేటా భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్రమైన సీత్లా పీత్లా పండుగ సందర్భంగా...
పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.
ఈ పండుగ ప్రతి ఇంట ఆనందం, ఐశ్వర్యం, శాంతి, సుభిక్షాలను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.
మీ
అనుమాండ్ల తిరుపతి రెడ్డి
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ -- తొర్రూరు















RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# భాషా విధానంలో సౌలభ్యమే కీలకం




భారత కొత్త విద్యా వ్యవస్థకు మూలస్తంభాల్లో ఒకటిగా బహుభాషా విధానాన్ని జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) 2020 ప్రతిపాదించింది. ఈ లక్ష్యాన్ని వ్యతిరేకించే వారు చాలా తక్కువే. ప్రపంచవ్యాప్తంగా జరిగిన అనేక అధ్యయనాలు బహుభాషల అభ్యాసం పిల్లల్లో మేధో వికాసాన్ని పెంపొందించడమే కాకుండా, సాంస్కృతిక అవగాహనను, పరస్పర సంభాషణ నైపుణ్యాలను కూడా మెరుగుపరుస్తుందని స్పష్టం చేశాయి. భారత రాజ్యాంగం సైతం దేశ భాషా వైవిధ్యాన్ని గౌరవిస్తూ గుర్తింపు ఇచ్చింది. అయితే ప్రస్తుతం వివాదం బహుభాషా విధానంపై కాదు. ప్రపంచంలోనే అత్యంత సంక్లిష్టమైన భాషా వైవిధ్యం కలిగిన భారతదేశంలో ఆ విధానాన్ని ఎలా ఊహిస్తున్నారు? ఎలా అమలు చేస్తున్నారు? అన్న అంశంపైనే చర్చ కొనసాగుతోంది. 202627 విద్యా సంవత్సరం నుంచి మూడు భాషల విధానాన్ని అమలు చేస్తూ సిబిఎస్ఇ ఇటీవల జారీ చేసిన మార్గదర్శకాలు, అనంతరం విదేశీ భాషలు అభ్యసిస్తున్న విద్యార్థులకు కొన్ని సడలింపులు ప్రకటించినప్పటికీ, కేంద్రం రూపొందించిన విధానానికి రాష్ట్రాల వాస్తవ పరిస్థితులకు మధ్య ఉన్న అంతరాన్ని మరోసారి వెలుగులోకి తెచ్చాయి. ప్రస్తుత చర్చలోని ప్రధాన లోపం ఏమిటంటే, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దాదాపు ఒకే తరహా భాషా పరిస్థితులు ఉన్నాయనే భావన. కానీ వాస్తవం ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో పిల్లలు హిందీ లేదా దానికి దగ్గరగా ఉండే భాషనే మాతృభాషగా నేర్చుకుంటారు. పాఠశాలలో కూడా హిందీ చదువుతూ, రెండో భాషగా ఇంగ్లీష్‌ను అభ్యసిస్తారు. అలాంటి పరిస్థితుల్లో మరో భారతీయ భాషను నేర్చుకోవడం పెద్ద భారంగా అనిపించకపోవచ్చు. కానీ ఈశాన్య రాష్ట్రాలు, దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాల్లో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఈశాన్య భారతదేశం కేవలం బహుభాషా ప్రాంతం మాత్రమే కాదు. అక్కడ టిబెటో- బర్మన్, ఆస్ట్రో ఏషియాటిక్, ఇండో- ఆర్యన్ భాషా కుటుంబాలకు చెందిన వందలాది భాషలు, మాండలికాలు కలిసి ఒక విశిష్ట భాషా ప్రపంచాన్ని నిర్మించాయి. అనేక ప్రాంతాల్లో ప్రజలు ఇంట్లో ఒక భాష, మార్కెట్‌లో మరో భాష, పాఠశాలలో ఇంకో భాష మాట్లాడటం సాధారణ విషయం. ఉదాహరణకు, నాగాలాండ్‌లోని ఒక చిన్నారి ఇంట్లో ఆవో, అంగామి, సూమి, లోథా లేదా కొన్యాక్ భాషల్లో ఏదో ఒకటి మాట్లాడుతుండవచ్చు. పాఠశాలలో మాత్రం ఇంగ్లీష్‌లో విద్యను అభ్యసిస్తాడు. అలాగే వివిధ వర్గాల మధ్య సంభాషణ కోసం నాగామీస్ అనే అనుసంధాన భాషను ఉపయోగిస్తాడు. మిజోరంలో విద్యార్థులు మిజో భాష మాట్లాడినా, విద్య మాత్రం ఇంగ్లీష్ మాధ్యమంలోనే సాగుతుంది. మేఘాలయలో ఖాసీ, గారో, ప్నార్ భాషలు వేర్వేరు ప్రాంతాల్లో ప్రాధాన్యం కలిగి ఉన్నాయి. త్రిపురలో బెంగాలీ, కొక్‌బొరోక్‌తో పాటు అనేక గిరిజన భాషలు వినియోగంలో ఉన్నాయి. అరుణాచల్‌ప్రదేశ్‌లో డజన్ల కొద్దీ స్వదేశీ భాషలు ఉన్నాయి. వాటిలో చాలావరకు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. మరోవైపు అసోంలో అస్సామీ, బోడో, బెంగాలీ, కార్బీ, మిసింగ్, రాభా, డిమాసా, డియోరి, టివా భాషలతోపాటు వివిధ టీతోటల కార్మిక వర్గాల భాషలు కూడా సహజీవనం చేస్తున్నాయి. దీంతో అక్కడి భాషా పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. దక్షిణ భారతదేశం కూడా ఉత్తరాదికి భిన్నమైన ప్రత్యేక భాషా వాస్తవాలను కలిగి ఉంది. దశాబ్దాలుగా తమిళనాడు తమిళం, ఇంగ్లీష్‌లతో కూడిన ద్విభాషా విధానాన్నే అనుసరిస్తోంది. మరో భారతీయ భాషను తప్పనిసరి చేయడం భాషా కేంద్రీకరణకు దారితీస్తుందని ఆ రాష్ట్రం వాదిస్తోంది. కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సుసంపన్నమైన సాహిత్య వారసత్వంతోపాటు బలమైన భాషా గుర్తింపు ఉంది. అదే వారి విద్యా విధానాల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇంత భిన్నమైన భాషా పరిస్థితులు ఉన్న రాష్ట్రాలన్నింటికీ ఒకే పరిపాలనా విధానాన్ని వర్తింపజేయడం అవకాశాల కంటే సమస్యలనే ఎక్కువగా సృష్టించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. విద్యా ప్రణాళికలు రూపొందించేవారు భాషను మరో పాఠ్యాంశంగా మాత్రమే చూస్తుంటారు. కానీ కోట్లాది మంది భారతీయులకు భాష అనేది కేవలం ఒక సబ్జెక్ట్ కాదు. అది వారి గుర్తింపు, జ్ఞాపకాలు, సంస్కృతి, రాజకీయ చరిత్రకు ప్రతీక. తమిళనాడులో జరిగిన హిందీ వ్యతిరేక ఉద్యమాలు కూడా కేవలం పాఠశాలల్లో బోధన భాష గురించి మాత్రమే కావు. అవి సమాఖ్య వ్యవస్థ పరిరక్షణ, సాంస్కృతిక స్వయంప్రతిపత్తి, భారతదేశంలోని అన్ని భాషలకు సమాన గౌరవం లభించాలనే ఆకాంక్షను ప్రతిబింబించాయి. అదే విధంగా ఈశాన్య భారతదేశంలోని అనేక ఆదివాసీ సమాజాలు తమ మాతృభాషలను కాపాడుకునేందుకు తీవ్రంగా పోరాడుతున్నాయి. జనానికి దూరంగా జర్నలిజం ప్రాంతీయ ఆధిపత్య భాషలు, ఇంగ్లీష్, వేగవంతమైన పట్టణీకరణ కారణంగా వారి భాషలు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. ఈశాన్య భారతదేశ భాషా పరిస్థితి దేశంలోని ఇతర ప్రాంతాలతో పోల్చితే అత్యంత ప్రత్యేకమైనది. అందువల్ల ఆ ప్రాంతానికి ప్రత్యేక దృష్టి అవసరమని వారు సూచిస్తున్నారు. అక్కడి అనేక రాష్ట్రాల్లో విద్య, పరిపాలన రంగాల్లో ఇంగ్లీష్ విస్తృతంగా వినియోగంలో ఉంది. చాలామంది పిల్లలు పాఠశాలలో చేరకముందే రెండు లేదా మూడు భాషల్లో మాట్లాడగల సామర్థ్యాన్ని సంపాదిస్తారు. ఉదాహరణకు, అసోంలోని పట్టణ ప్రాంతాల్లో ఒక చిన్నారి ఇంట్లో అస్సామీ మాట్లాడుతాడు. పాఠశాలలో ఇంగ్లీష్‌లో చదువుతాడు. మీడియా, వ్యాపార లావాదేవీలు, రోజువారీ సామాజిక సంబంధాల ద్వారా సహజంగానే హిందీని కూడా నేర్చుకుంటాడు. దీంతో అతను పాఠశాలలో అడుగుపెట్టే సమయానికే బహుభాషా వాతావరణంలో పెరిగిన విద్యార్థిగా మారుతాడు. అక్కడ బెంగాలీ, నేపాలీ లేదా బోడో వంటి భాషలు కూడా ప్రాచుర్యంలో ఉండటంతో భాషా వైవిధ్యం మరింత పెరుగుతుంది.

# అధిక సుంకాలతో భారత వృద్ధి తగ్గొచ్చు

## చైనా జిడిపి పెరగొచ్చు

## ప్రపంచ బ్యాంక్ అంచనా

**వాషింగ్టన్ :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత వృద్ధిని దెబ్బతీయొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అధిక టారిఫ్‌లతో భారత ఎగుమతులు తగ్గొచ్చని.. దీంతో వచ్చే ఏడాది దక్షిణాసియా వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని.. వచ్చే ఏడాది 2026-27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడంతో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై ప్రభావం పడనుందని గుర్తు చేసింది. 2025-26లో దక్షిణాసియా వృద్ధి 6.6 శాతంగా ఉండొచ్చని.. తదుపరి 2026-27లో 5.8 శాతానికి తగ్గొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. బలహీన ఎగుమతులతో భారత్, మాల్దీవులు, నేపాల్ విదేశీ మారకం ఒత్తిడికి గురి కావొచ్చని తెలిపింది.ఇదే సమయంలో చైనా జిడిపి మాత్రం పెరగొచ్చని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుత 2025-26లో చైనా జిడిపి 4 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో వేసిన అంచనాలను ఏకంగా 4.8 శాతానికి పెంచింది. అమెరికా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పటికీ చైనాలో దేశీయ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్‌పై పన్ను తగ్గింపులను ప్రకటించినప్పటికీ, అలాగే మౌలిక సదుపాయాల వ్యయాన్ని పెంచుతోన్నట్లు ప్రకటించినప్పటికీ



ప్రపంచ బ్యాంక్ భారత జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. కరోనా తర్వాత రికవరీ ఊపు తగ్గడం, కొత్త వాణిజ్య అడ్డంకులతో దక్షిణాసియా వృద్ధి మందగిస్తుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

# వేసవిలో భారత ఎగుమతులకు దెబ్బే

## అమెరికాతో డీల్ కుదరకపోతే కష్టమే


## 50 శాతం సుంకాలు చాలా భారమే

## నీతి అయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వెల్లడి

**న్యూఢిల్లీ :**

భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే వచ్చే వేసవి కాలంలో దేశీయ ఎగుమతులు భారీగా ప్రభావితం కావొచ్చని నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఒప్పందం కుదిరితే అంతరాయాలు తప్పవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. "రెండు దేశాలూ వాణిజ్య ఒప్పందం కోసం కట్టుబడి ఉన్నాయి. గత నెలలో చర్చలు జరిగాయి. రెండు వైపులా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి." అని సుబ్రమణ్యం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన 'ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ' రిపోర్ట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ.. క్రిస్మస్ వరకు ఎగుమతులపై ప్రభావం ఉండకపోవచ్చని అశాభావం వ్యక్తం చేశారు. కానీ వాణిజ్య ఒప్పందం జరగకపోతే వేసవి కాలంలో సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

మనం క్లిష్ట సమస్యలో ఉన్నామన్నారు. 50 శాతం సుంకాలు చాలా భారమన్నారు. నవంబర్ నాటికి ఒప్పందం జరిగితే అంతరాయాలు ఉండకపోవచ్చన్నారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విధించిన 50 శాతం సుంకాలను తొలగించడంపై దృష్టి సారించాయన్నారు. భారత్ తన వాణిజ్య లోటును నిర్వహించుకునే స్థాయిలో ఉన్నప్పటికీ.. అసమతుల్యంగా ఉందని అన్నారు. భారత్ తన సుంకాలు, సుంకేతర అడ్డంకులను తగ్గించాలని పేర్కొన్నారు. విదేశాల కోసం మార్కెట్‌లను తెరవడం ద్వారా తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. భారత్ ఏ రంగాన్ని రక్షించకూడదని తన భావన అని అన్నారు. చైనాతో సహా ఆసియా దేశాలకు విక్రయించడానికి భారత్ పోటీతత్వంతో ఉండాలన్నారు. చైనా నుంచి పెట్టుబడులపై నిషేధాన్ని ఎత్తివేయడం గురించి అడిగిన ప్రశ్నకు సుబ్రమణ్యం సమాధానం ఇస్తూ.. చైనా భారత్‌కు దిగుమతుల విషయంలో ప్రధాన సరఫరాదారుగా ఉందని ఆయన చెప్పారు. 15 ట్రిలియన్ డాలర్ల చైనా ఆర్థిక వ్యవస్థను విస్మరించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు కొత్త తయారీ విధానం క్లస్టర్‌లు, ప్రపంచ స్థాయి ఇకోసిస్టమ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తయారీని వైవిధ్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

# రైలు టికెట్ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు

**ఇంటర్నెట్:**

రైలు టికెట్ తేదీ మార్పుపై భారత రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుడు తన ప్రయాణ తేదీని మార్చడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే టికెట్ ను రద్దు చేసుకొని, కొత్త టికెట్ తీసుకోవాల్సిందే. ప్రస్తుత నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 48 నుంచి 12 గంటల ముందు బుకింగ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ఛార్జీల నుంచి 25 తగ్గించి, మిగిలిన డబ్బు రీఫండ్ చేస్తారు. 12 గంటల నుంచి 4 గంటల ముందు ఛార్జ్ మరింత పెరుగుతుంది. రిజర్వేషన్ చార్ట్ వచ్చిన తర్వాత ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించబడదు. ఇది ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత రైల్వే రైల్ టికెట్ తేదీ మార్పు చేసుకునే అవకాశం కల్పించనుంది. కొత్త విధానం జనవరి నుంచి అమలులోకి రాబోతున్నది. జనవరి నుంచి, ప్రయాణికులు తమకు కన్ఫామ్ అయిన రైలు టికెట్ ప్రయాణ తేదీని ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అయితే, మార్చుకోవాల్సిన తేదీలో సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యపడుతుంది. కొత్త టికెట్ ధర ఎక్కువైతే, ఆ వ్యత్యాసాన్ని ప్రయాణికుడు భరించాల్సిందే.

# బంగారం ..రూ.1.30 లక్షలు ఒకే రోజు రూ.9,700 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్క పూటలోనే రూ.9,700 పెరిగి.. మధ్యతరగతి ప్రజలు కూడా కొనలేని స్థాయికి ఎగిసింది. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.9,700 ప్రియమై సరికొత్త రికార్డ్ స్థాయి రూ.1,30,300కు చేరింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పడిపోవడానికి తోడు భౌగోళిక ఆందోళనలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో ఈ లోహం ధర పెరుగుతోందని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.1,20,600 వద్ద ముగిసింది. సోమవారం స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.2,700 పెరిగి రూ.1,22,700 (అన్ని పన్నులతో సహా) రికార్డు స్థాయిని తాకింది. గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ. 1,20,000 వద్ద ముగిసింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ · తెలుగు దినపత్రిక










ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తొర్రరూలో రూ.338 కోట్ల వ్యయంతో ఇబ్రహీంపట్నం,మహేశ్వరం,మేడ్చల్,ఎల్బీనగర్ నియోజకవర్గాల్లో 149 కి.మీ మేర 14 ఆధునిక హ్యామ్ (నూవీ) ఫోర్ లేన్ రహదారుల నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు..ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రూ.13,006 కోట్లతో 34 ప్యాకేజీల్లో 6,092 కి.మీ పొడవున 441 హ్యామ్ రహదారులను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు..తెలంగాణ రహదారులు దేశానికే ఆదర్శంగా నిలిచేలా అత్యున్నత ప్రమాణాలతో నిర్మాణాలు చేపడుతున్నామని,ప్రజలకు సురక్షితమైన,వేగవంతమైన,నాణ్యమైన రవాణా సౌకర్యాలు అందించడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధి,పెట్టుబడులు,ఉపాధి అవకాశాలకు ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ఈటల రాజేందర్,చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్,ప్రజాప్రతినిధులు,అధికారులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

ఓటరు జాబితా సవరణను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి.
.అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు తొలగిపోకుండా పర్యవేక్షించాలి.
ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాలి.




.హైదరాబాద్ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా వివరించాలి
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# మాదిగ దండోరా ఉద్యమం మాదిగల యొక్క ఆత్మ గౌరవాన్ని పెంచింది .

ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ



సూర్యాపేట జిల్లా కేంద్రంలో వాణిజ్య భవన్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసిన జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో మండలాల్లో గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 32 ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగిందని పేర్కొన్నారు. 1994 జులై 7ప్రకాశం జిల్లా ఈదుముడి



గ్రామంలో మొదలైన దండోరా ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా ఏర్పడి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధనకై అనేక ఉద్యమాలు చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించే క్రమంలో ఎంతోమంది అమరులైనారు వారి త్యాగఫలమే ఈరోజు వర్గీకరణ ఫలాలు అందుకోవడం. సమాజంలో మాదిగల పట్ల ప్రభుత్వ నిర్ణయాలను ఎండగడుతూ ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేసినది మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి. ఆరోగ్యశ్రీ మరియు దళితులపై దాడులు జరిగినప్పుడు దళిత మహిళలు అత్యాచారాని కి గురైనప్పుడు ప్రశ్నించడం ఎదురు తిరగడం. కుల వివక్షతకు గురైనప్పుడు తిరగబడి మాదిగలకు న్యాయం జరిగేంత వరకు ముందుండి నడిచిన ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ రాష్ట్ర నాయకులు గూడపూరి ఉపేందర్ మాదిగ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి చింత సైదులు మాదిగ జిల్లా నాయకులు మొండి కత్తి లింగయ్య మాదిగ వెంకన్న శ్రవణ్. ఉపేందర్ శ్రీను రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు పట్టణంలో వర్షాకాల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..

తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై ఎమ్మెల్యే అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాలువలు, డ్రైనేజీలు, కల్వర్టులు, నీటి ప్రవాహ మార్గాలను వెంటనే శుభ్రం చేయాలని ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా



చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు, రోడ్లు, వీధి దీపాలు, ప్రమాదకర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యపై వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తోందని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేసి వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 32వ ఆవిర్భావ దినోత్సవ సభ -- మేడిపాపయ్య మాదిగ గారి ఉద్యమ ప్రసంగం

ఈ రోజు రంగారెడ్డి జిల్లా ఎల్‌బీ నగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్‌లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (వీ‌ఆర్‌ఎ) 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి దండోరా జెండాను ఎగురవేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, దళితుల ఆశాజ్యోతి, డైనమిక్ లీడర్య్ మాదిగ గారు మాట్లాడుతూ…“దండోరా జెండా అనేది ఒక జెండా కాదు… ఇది వేలాది మంది ఉద్యమ వీరుల రక్తంతో తడిసిన ఆత్మగౌరవ పతాకం. ఈ జెండా ఎగిరేంత వరకు అణగారిన వర్గాల గుండెల్లో ఆశ చావదు… పోరాటం ఆగదు.
ముప్పై రెండు సంవత్సరాల క్రితం మొదలైన ఈ ఉద్యమం, నేడు లక్షలాది బడుగు, బలహీన, శ్రామిక వర్గాల గళంగా మారింది. ఇది ఒక్క మాదిగల ఉద్యమం కాదు… ఇది ప్రతి అణగారిన మనిషి ఆత్మగౌరవ ఉద్యమం.ఈ రోజు మాల, మాదిగ, ఒడ్డెర, ఎరుకలతో పాటు అనేక శ్రామిక





కులాల ప్రజలు ఒకే వేదికపై నిలబడటం సామాజిక ఐక్యతకు నిదర్శనం. మన శత్రువు ఒకరినొకరు కాదు… పేదరికం, అన్యాయం, వివక్ష, నిర్లక్ష్యమే మన అసలు శత్రువులు.ప్రభుత్వాలు మారుతున్నాయి… పాలకులు మారుతున్నారు… కానీ పేదవాడి జీవితంలో మార్పు రావడం లేదు. ఇప్పటికీ ఆకలితో అలమటించే కుటుంబాలు ఉన్నాయి. గూడు లేదు… గుడ్డ లేదు… ఉపాధి లేదు… చదువుకు అవకాశం లేదు. ఇది స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాల తర్వాత కూడా కొనసాగడం సిగ్గుచేటు.ప్రజల సమస్యలను మరిచిపోయే ప్రభుత్వాలకు ప్రజలే గుణపాఠం చెబుతారు. అధికారం శాశ్వతం కాదు… కానీ ప్రజా తీర్పు శాశ్వతం. ప్రజల కన్నీటిని తుడవని పాలకులను చరిత్ర క్షమించదు.వర్గీకరణ అనేది ఎవరికీ వ్యతిరేకం కాదు. అది రాజ్యాంగబద్ధమైన సామాజిక న్యాయ ప్రక్రియ. అదే సమయంలో అన్ని అణగారిన వర్గాలు చేతులు కలిపి ముందుకు సాగితేనే నిజమైన సమానత్వం సాధ్యమవుతుంది.మనం ఏ కులంలో పుట్టామనేది కాదు… మనం ఎవరి కోసం నిలబడ్డామనేదే చరిత్ర గుర్తుంచుకుంటుంది. సమస్యలనే మన ఎజెండాగా, ప్రజలనే మన బలంగా, రాజ్యాంగాన్నే మన ఆయుధంగా తీసుకుని ముందుకు సాగుదాం.మీ కష్టాల్లో మీ అన్నగా… మీ తమ్ముడిగా… మీ బిడ్డగా… మీ సైనికుడిగా… నేను ఎల్లప్పుడూ మీతోనే ఉంటాను. ప్రజల హక్కుల కోసం చివరి శ్వాస వరకు పోరాడుతాను. జై భీమ్! జై పూలే!
జై దండోరా! జై ఎంఆర్పీఎస్! సామాజిక న్యాయం సాధించే వరకు పోరాటం ఆగదు… ప్రజల విజయం సాధించే వరకు దండోరా గర్జన ఆగదు!”

# మాదిగ దండోరా ఉద్యమం మాదిగల యొక్క ఆత్మ గౌరవాన్ని పెంచింది



. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ గారి ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో 32వ ఆవిర్భావ దినోత్సవం



వేడుకలు కోదాడ హరిజనవాడలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ గారు హాజరై 1994 జులై 7ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో మొదలైన దండోరా ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా ఏర్పడి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధనకై అనేక ఉద్యమాలు చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించే క్రమంలో ఎంతోమంది అమరులైనారు వారి త్యాగఫలమే ఈరోజు వర్గీకరణ ఫలాలు అందుకోవడం. సమాజంలో మాదిగల పట్ల ప్రభుత్వ నిర్ణయాలను ఎండగడుతూ ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేసినది మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి. ఆరోగ్యశ్రీ మరియు దళితులపై దాడులు జరిగినప్పుడు దళిత మహిళలు అత్యాచారాని కి గురైనప్పుడు ప్రశ్నించడం ఎదురు తిరగడం. కుల వివక్షతకు గురైనప్పుడు తిరగబడి మాదిగలకు న్యాయం జరిగేంత వరకు ముందుండి నడిచిన ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కలకొండ ఆదినారాయణ . జిల్లా నాయకులు బొల్లె పోగు స్వామి .కందుకూరి నాగేశ్వరరావు. నారకట్ల ప్రసాద్. మరియు పిడమర్తి బాబురావు. ఏర్పుల చిన్ని. కందుల విజయ్. సోమపంగు శ్రీను బొల్లెబోగు చంటి. చింతా వినయ్ కర్ల సతీష్. కుడుముల వినయ్. టైగర్ గోపి. నవీన్. రాజేష్. మధు. తదితరులు పాల్గొన్నారు



# సీజనల్ వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలి

## ఆశా దే కార్యక్రమంలో డాక్టర్ పావని






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, మణుగూరు, జూలై 7 (అన్వేషనేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల మొదటి మంగళవారం నిర్వహించే ఆశా డే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలతో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామాల్లో చేపట్టిన ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని వివరంగా పరిశీలించారు. సమావేశంలో గర్భిణీ స్త్రీల నమోదు, సకాలంలో ప్రసవాలు జరిగేలా తీసుకుంటున్న చర్యలు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాల అమలు, షుగర్, రక్తపోటు పరీక్షలు, రోగులకు మందుల పంపిణీ, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి పర్యవేక్షణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి చేరుకుని ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తలు మరింత చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మలేరియా, డెంగీ, చికున్‌గున్య వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డాక్టర్ పావని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నిల్వ నీరు లేకుండా చర్యలు చేపట్టడం, దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవడం, జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అలాగే గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో గ్రామస్థాయి సమన్వయం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఆశా కార్యకర్తలకు మలేరియా నిర్ధారణ కిట్లు, అవసరమైన మందులు మరియు ఇతర ఆరోగ్య సామగ్రిని పంపిణీ చేశారు. గ్రామాల్లో ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖాన చిట్టి రామవరం తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, కొత్తగూడెం జూలై 7( అన్వేషనేత్రం):**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ చిట్టి రామవరం బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో అందిస్తున్న వైద్య సేవలు, రోగుల నమోదు, ఔట్ పేషెంట్ , ఇన్ పేషెంట్ సేవల వివరాలను సమీక్షించారు. అనంతరం అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించి, నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, శిశువులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, అతిసార వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జ్వరంతో వచ్చే ప్రతి రోగికి అవసరమైన పరీక్షలు నిర్వహించి, తక్షణ చికిత్స అందించాలని తెలిపారు. దవాఖానలో మందుల నిల్వలు, ప్రయోగశాల సేవలు, పారిశుద్ధ్యం, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ తుకారం రాథోడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజయ్ నర్సింగ్ ఆఫీసర్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య -- ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కొత్తగూడెం జులై 7 (అన్వేషనేత్రం):**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లా కలెక్టర్ అంకిత్ సుజాతనగర్ మండలంలో పర్యటించి ప్రభుత్వ పాఠశాల పనితీరుతో పాటు ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా సుజాతనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, విద్యార్థుల హాజరు, బోధన తీరు, మధ్యాహ్న భోజన పథకం అమలు, భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, నాణ్యమైన, పోషకాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకుని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందేలా ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. అనంతరం సుజాతనగర్ మండలం రాఘవాపురం గ్రామంలోని పలు వార్డుల్లో ఇంటింటా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు)తో మాట్లాడారు. గ్రామంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాల వివరాలు, విధులు నిర్వహిస్తున్న బీఎల్‌వోల సంఖ్య, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై కలెక్టర్ ఆరా తీశారు. అధికారులు స్పందిస్తూ గ్రామంలో ఇప్పటివరకు 1,400 ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు వివరించారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాల పంపిణీతో పాటు ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ నిర్ణీత గడువులోగా ఫారాల సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటిని బీఎల్‌వోలు తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, అందులోని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు . అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సత్వర పరిష్కారం చూపాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే ఈ కీలక కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. అధికారులు, బీఎల్‌వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించి ఓటర్ల జాబితా సవరణను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ కృష్ణప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ చట్టం అమలు చేయాలి.. ప్రధానికి మహిళా కాంగ్రెస్ పోస్టుకార్డుల ఉద్యమం



**నల్లగొండ,జులై 7 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఆమోదించి, మహిళా రిజర్వేషన్ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మహిళలు పోస్టుకార్డులు పంపించారు. అలాగే ప్రధానమంత్రికి 'మిస్డ్ కాల్' ఇచ్చి తమ నిరసనను తెలియజేశారు. మంగళవారం కోమటిరెడ్డి వెంకటరెడ్డి శిబిర కార్యాలయంలో నిర్వహించిన జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో పోస్టుకార్డుల ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి మయూరి సింగ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేసి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు విస్తృతంగా వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. అలాగే రైతు భరోసా పథకంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలు, పట్టణాలు, మున్సిపాలిటీలకు చెందిన మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సుజాత, స్వరాజ్యలక్ష్మి, భాగ్య, జానకి, సౌజన్య, సరస్వతి, పద్మ, సోమమ్మ, లలిత, రాధా, నారాయణమ్మ, స్వప్న, పల్లవి, వెంకటమ్మ, స్వరూప, రేఖ, సాత్విక, అశ్విని, అంజమ్మ, లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.






# 2026--27 సంవత్సరానికి తెలంగాణ శాసనసభ, శాసనమండలి కమిటీల చైర్మన్లు, సభ్యుల ప్రకటన

తెలంగాణ శాసనసభ షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కమిటీ సభ్యులుగా..... ఉ
పిటిషన్స్ కమిటీ సభ్యులుగా.....
దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు గౌ. నేనావత్ బాలు నాయక్ గారు నియామకమైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు.......
నేనావత్ దేవరన్ నాయక్
యువ నాయకులు – దేవరకొండ

# ఓటు ఉంటేనే ప్రభుత్వ పథకాలు..

ప్రతి ఓటును కాపాడుకోవడం కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకులు, దీూ బాధ్యత --- దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.."ా×= (ాజూవఎఋశ్రీ ×త్వఅంఱజవ =వజఱంఱశీఅ) ప్రక్రియపై డిండి మండలం గుండ్లపల్లి గ్రామంలో నిర్వహించిన మండల దీూలు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల అవగాహన సదస్సు"లో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పున్న కైలాష్ నేత గారు కూడా పాల్గొని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం చేపడుతున్న ా×= ప్రక్రియను ప్రతి ఒక్కరూ పూర్తిగా అర్థం చేసుకుని, అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, ఓటు లేకపోతే వ్యక్తి తన ప్రజాస్వామ్య హక్కును కోల్పోవడమే కాకుండా సమాజ అభివృద్ధిలో తన పాత్రను కూడా కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ దీూ, బూత్ స్థాయి నాయకుడు తమ పరిధిలోని ప్రతి ఇంటిని





సందర్శించి ఓటరు జాబితాను పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి ఓటును కాపాడుకోవడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ా×= ప్రక్రియలో అవసరమైన దరఖాస్తులు, పత్రాల సమర్పణ, అభ్యంతరాల నమోదు వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ప్రజలకు సహాయం చేయాలని, పార్టీ శ్రేణులు ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉండాలని కోరారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రతి ఓటును పరిరక్షించడమే విజయానికి బాట అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ా×= కార్యక్రమంలో అత్యంత వేగవంతంగా ఓట్లను ఆన్లైన్ చేస్తున్న దీూ లను వేదికపై దేవరకొండ ఎమ్మెల్యే గారు, డీసీసీ అధ్యక్షులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల శశిధర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, ా×= నియోజకవర్గం కోఆర్డినేటర్ కొర్ర రాంసింగ్ నాయక్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సాయి, సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బీఎల్ఏలు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ అమలు చేయాలి

-మండల విద్యాధికారికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వినతి




రాయికల్ : జగిత్యాల జిల్లా కలెక్టర్ జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కచ్చితంగా అమలు చేసి, అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) నాయకులు కోరారు.మంగళవారం రాయికల్ మండల విద్యా వనరుల కేంద్రం వద్ద విద్యాధికారి(ఎంఈఓ) శ్రీపతి రాఘవులకు వినతిపత్రం అందజేశారు.జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఇటీవల జారీ చేసిన ప్రొసీడింగ్స్‌లో జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రైవేట్,అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న అక్రిడిటేషన్ కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 2026-27 విద్యా సంవత్సరానికి 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని సూచించిన విషయాన్ని వారు గుర్తు చేశారు.అయితే మండలంలోని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఈ ఆదేశాల అమలుపై స్పష్టత లేకపోవడంతో జర్నలిస్టు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల అధ్యక్షుడు గుర్రాల వేణుగోపాల్ పేర్కొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా గుర్తింపు పొందిన జర్నలిస్టులు ప్రజలకు సమాచారాన్ని చేరవేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని,వారి కుటుంబాల విద్యా భారం కొంత మేర తగ్గించేందుకు ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని తెలిపారు.కావున మండల పరిధిలోని అన్ని గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్స్‌ను తెలియజేసి,అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు మండలంలో 100శాతం ఫీజు రాయితీ అమలు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంఈఓను కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రధాన కార్యదర్శి నాగమల్ల శ్రీకర్,జిల్లా ఈసీ సభ్యుడు నాగిరెడ్డి రఘుపతి,ఉపాధ్యక్షుడు వాసరి రవి,సహాయ కార్యదర్శి గంగాధరి సురేష్,కార్యవర్గ సభ్యులు వాసం లింబాద్రి,అందె రంజిత్,ఎద్దండి జితేందర్,పాత్రికేయులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలి: ఎమ్మెల్యే బాలు నాయక్



నల్లగొండ,జూలై 7 (అన్వేషనేత్రం ప్రతినిధి) :

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన తన ఓటరు గణన పత్రాన్ని బూత్ స్థాయి అధికారికి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ఓటరు జాబితాలోని వివరాలను ప్రతి ఒక్కరూ పరిశీలించి, సవరణలు అవసరమైతే ఓటరు గణన పత్రాన్ని పూర్తిగా నింపి నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు సక్రమంగా నమోదైతేనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. అందువల్ల ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా బూత్ స్థాయి అధికారులు లేదా సంబంధిత అధికారులను సంప్రదించి ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో కొనసాగేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు కీలకమని, ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వామి కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవ్ కుమార్, రెవెన్యూ పరిశీలకుడు కర్ణాకర్ రెడ్డి, బూత్ స్థాయి అధికారి కిషన్, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సమన్వయకర్త కొర్ర రాంసింగ్, గ్రామ సర్పంచ్ నేనావత్ కవిత--లచ్చిరాం, బూత్ స్థాయి ప్రతినిధి కొర్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

నల్లగొండ, జులై 7 (అన్వేషనేత్రం ప్రతినిధి) :

చందంపేట మండలం పోలేపల్లి ఎక్స్ రోడ్‌లోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సమీక్ష సమావేశంలో దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనవత్ బాలు నాయక్ గారితో కలిసి నల్గొండ డీసీసీ అధ్యక్షులు శ్రీ పున్న కైలాష్ నేత గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చడంతో పాటు అనర్హుల పేర్లను ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా తొలగించే ప్రక్రియను చేపట్టాలని అధికారులకు, పార్టీ శ్రేణులకు సూచించారు. అలాగే బూత్ స్థాయి నాయకులు, బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి ఇంటికీ చేరుకుని ఓటరు నమోదు,



సవరణ, మార్పులు, తొలగింపుల ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, మండల నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జోడెద్దుల బండి జాడ ఏమైపాయ్...?

ఆధునిక యంత్రాల రాకతో

కనుమరుగవుతున్న గ్రామీణ సంస్కృతి..!



జగిత్యాల,(అన్వేషనేత్రం జిల్లా ప్రతినిధి) జూలై 7:

ఒకప్పుడు గ్రామీణ వ్యవసాయానికి వెన్నెముకగా నిలిచిన జోడెద్దుల బండ్లు నేడు జ్ఞాపకాలకే పరిమితమవుతున్నాయి. గతంలో రైతులు జోడెద్దుల బండ్లపై నాగళ్లు, విత్తనాలు, ఎరువుల బస్తాలు, పశువులకు మేత,పంట దిగుబడిని పొలాల నుంచి ఇళ్లకు తరలించేవారు. గ్రామీణ రవాణాలో ఎడ్లబండి కీలక పాత్ర పోషించేది. వ్యవసాయం మాత్రమే కాదు, పండుగలు, శుభకార్యాలు, గ్రామీణ జీవనశైలిలోనూ జోడెద్దుల బండి ఒక ప్రత్యేక గుర్తింపుగా ఉండేది. కాలక్రమేణా సాంకేతికత పెరగడం, ట్రాక్టర్లు, ట్రాలీలు, ఇతర ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగం విస్తరించడంతో ఎడ్లబండ్ల వినియోగం గణనీయంగా తగ్గిపోయింది.పనులు వేగంగా పూర్తవుతుండటంతో రైతులు కూడా యంత్రాలవైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో ఒకప్పుడు ప్రతి గ్రామంలో కనిపించే జోడెద్దుల బండ్లు ఇప్పుడు అరుదైన దృశ్యాలుగా మారాయి. వ్యవసాయంతో పాటు గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన జోడెద్దుల బండ్లను భావితరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని పలువురు రైతులు,గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు,గ్రామీణ వారసత్వాన్ని సంరక్షించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్యానికి బలం



నల్లగొండ, జులై 7 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):

నల్గొండ పట్టణంలోని 42వ వార్డు పరిధిలోని 177వ పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బూత్ స్థాయి ప్రతినిధి (బీఎల్ఏ) శ్రీమతి హైమావతి ఆధ్వర్యంలో, జిల్లా కన్వీనర్ కంచర్ల విద్యాసాగర్ రెడ్డి నాయకత్వంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఓటర్లు తమ పేర్లు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యాయో లేదో ధృవీకరించుకోవాలని, 2002 ఓటరు జాబితాను ఆధారంగా తీసుకుని వివరాలను పరిశీలించాలని సూచించారు. అవసరమైతే వివరాలను సవరించుకోవడం లేదా పునఃనమోదు చేసుకోవాలని తెలియజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రజాస్వామ్య బలోపేతానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతపాక లింగస్వామి, రెండో పట్టణ అధ్యక్షుడు మిర్యాల వెంకటేశం, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాకీ నర్సింహ, దళిత మోర్చా రాష్ట్ర నాయకుడు చింత ముత్యాలు రావు, నల్గొండ మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్, కనగల్ మండల అధ్యక్షుడు పులకల భిక్షం, 19వ వార్డు నాయకుడు సత్యనారాయణతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక చేయూత.. సాయన్నకు నాగం వర్షిత్ రెడ్డి నివాళి



నల్లగొండ, జులై 7 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :

నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం మండలాపురం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా రైతు మోర్చా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న అనారోగ్యంతో మృతిచెందడం తీవ్ర విషాదకరమని బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు, నాగం ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి పేర్కొన్నారు. సాయన్న మృతివార్త తెలుసుకున్న ఆయన మండలాపురంలోని సాయన్న నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబానికి అండగా రూ.25 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అలాగే అంత్యక్రియల్లో పాల్గొని సాయన్నకు తుది వీడ్కోలు పలికారు. పార్టీ కోసం సేవలందించిన కార్యకర్తల కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలవడం తమ బాధ్యత అని డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, రైతు మోర్చా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని గుడుగుంట్ల సాయన్నకు ఘనంగా నివాళులర్పించారు.



# జాతీయ విద్యార్థి దినోత్సవం వేళ నల్గొండలో ఏబీవీపీ భారీ విద్యార్థి ప్రదర్శన

నల్లగొండ, జులై 7 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :

జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నల్గొండ నగర శాఖ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులతో నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. కాషాయ జెండాలతో విద్యార్థులు నినాదాలు చేస్తూ నగర వీధుల్లో ర్యాలీగా సాగారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏబీవీపీ జాతీయ కార్యదర్శి శ్రావణ్ బి. రాజ్ మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విశిష్ట పాత్ర పోషించిందన్నారు. ఐదుగురు విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపీ నేడు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, అటక్ నుంచి కటక్ వరకు 78 లక్షల మంది సభ్యులతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందని పేర్కొన్నారు.ఏబీవీపీ చేపట్టిన అనేక ఉద్యమాలు దేశ విధానాలుగా మారాయని, కాశ్మీర్‌లో ఆర్టికల్--370 రద్దు కోసం చేపట్టిన ఉద్యమంలో సంస్థ కీలక పాత్ర పోషించిందన్నారు. అక్రమ వలసలను అరికట్టాలని కోరుతూ అసోంలో నిర్వహించిన




ఉద్యమాలు ఈశాన్య రాష్ట్రాల్లో జాతీయ భద్రత బలోపేతానికి దోహదపడ్డాయని తెలిపారు.తెలంగాణ, పశ్చిమ బెంగాల్, కేరళతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో వామపక్ష, నక్సలైట్ల హింసను ఎదుర్కొంటూ జాతీయవాద భావజాలాన్ని బలోపేతం చేయడానికి ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణత్యాగాలు చేశారని ఆయన గుర్తు చేశారు. అలాంటి త్యాగధనుల్లో ఒకరైన నల్గొండకు చెందిన ఏచూరి శ్రీనివాస్‌కు నివాళి అర్పించారు.ఏచూరి శ్రీనివాస్‌ను హత్య చేసి జాతీయవాదాన్ని అణచివేయాలన్న కుట్రలు ఫలించలేదని, ఆయన ఆశయాలు నేడు విద్యార్థుల హృదయాల్లో మరింత బలంగా నిలిచాయని అన్నారు. వేలాది మంది విద్యార్థులు కాషాయ జెండాలు చేతబట్టి "భారత్ మాతాకీ జై" నినాదాలతో పాల్గొనడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు.వ్యక్తుల నిర్మూలనతో భావజాలాన్ని అణచివేయలేమని, జాతీయవాదం నేడు గ్రామగ్రామాన, ఇంటింటికీ విస్తరించిందన్నారు. భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దే ప్రయాణంలో గత 78 ఏళ్లుగా ఏబీవీపీ చేస్తున్న కృషిలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నల్గొండ విభాగం కన్వీనర్ సుర్వి మణికంఠ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి చౌహాన్, నరేష్ తేజ, జిల్లా కన్వీనర్ కొంపల్లి సూర్య, రాష్ట్ర విశ్వవిద్యాలయాల సహ కన్వీనర్ మౌనేష్, రాష్ట్ర వసతిగృహాల సహ కన్వీనర్ సంపత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపి, శంకర్, అమల, జయేందర్, కార్తీక్, పల్లవి, పరమేష్, శివ, వరుణ్, సిద్ధు, చరణ్, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాబాటలో విద్యుత్ శాఖ.. అంతరాయాలపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక నిఘా




నల్లగొండ, జులై 7 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :

హైదరాబాద్ (మింట్ కాంపౌండ్): వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) చేపట్టిన 'ప్రజాబాట' కార్యక్రమం మంగళవారం సంస్థ పరిధిలోని 21 సర్కిళ్లలో కొనసాగింది.సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అధికారులు నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లి విద్యుత్ వ్యవస్థను పరిశీలించడంతో పాటు వినియోగదారుల సమస్యలను తెలుసుకుంటున్నారు.తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్న ఫీడర్లను ప్రత్యేకంగా గుర్తించి, వాటిపై సమగ్ర తనిఖీలు చేపడుతున్నారు. స్తంభం నుంచి స్తంభం వరకు పరిశీలనలు నిర్వహించి, అంతరాయాలకు కారణమవుతున్న లోపాలను గుర్తించి వెంటనే పరిష్కరిస్తున్నారు.అదేవిధంగా విద్యుత్ లైన్లకు అడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించే ప్రత్యేక కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ పనుల కోసం ఆధునిక బ్యాటరీ ఆధారిత చెట్ల కొమ్మల కత్తిరింపు యంత్రాలు, భద్రతా జాకెట్లను గద్వాల్ ఆపరేషన్ ఉపవిభాగం పరిధిలోని అన్ని సెక్షన్ల లైన్ ఇన్‌స్పెక్టర్లకు అందజేశారు.దీంతో వర్షాకాలంలో చెట్ల కొమ్మల కారణంగా ఏర్పడే విద్యుత్ అంతరాయాలు తగ్గడమే కాకుండా, సిబ్బంది భద్రత కూడా మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు.ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం, నిర్వహణ పనుల పర్యవేక్షణ, ఫీడర్ల పనితీరు మెరుగుదల, చెట్ల కొమ్మల తొలగింపు, భద్రతా ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయాలను తగ్గించి, వినియోగదారుల సంతృప్తిని పెంచడంతో పాటు నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రతి వారం కొనసాగిస్తామని టీజీఎస్పీడీసీఎల్ యాజమాన్యం వెల్లడించింది.

## రహదారుల వెంట మొక్కల నాటడానికి ముందు రహదారి హద్దులు నిర్ణయించాలి. జిల్లా కలెక్టర్‌కు సర్పంచుల వినతి

జగిత్యాల,( అన్వేషనేత్రం )జూలై 7:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రహదారుల వెంట చేపట్టనున్న మొక్కల నాటకానికి ముందు రహదారుల అధికారిక హద్దులు, విస్తీర్ణాన్ని సంబంధిత శాఖలు స్పష్టంగా నిర్ణయించాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు పలువురు సర్పంచులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ,రహదారుల అసలు హద్దులను నిర్ధారించకుండా మొక్కలు నాటితే భవిష్యత్తులో రహదారుల విస్తరణ పనుల సమయంలో వాటిని తొలగించాల్సిన పరిస్థితులు ఏర్పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే రైతుల వ్యవసాయ భూములు, పంటలకు కూడా ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందన్నారు.అందువల్ల రహదారులు మరియు భవిష్యత్తు విస్తరణకు అవసరమైన స్థలాన్ని రెవెన్యూ,రహదారుల శాఖ, గ్రామీణ మౌలిక వసతుల శాఖ అధికారులు సంయుక్తంగా గుర్తించి హద్దులు



నిర్ణయించిన అనంతరం మాత్రమే మొక్కల నాటకం చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.ఇలా చేస్తే ప్రభుత్వం నాటే మొక్కలు శాశ్వతంగా సంరక్షణ పొందడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని, భవిష్యత్తులో రహదారుల విస్తరణ అవసరం వచ్చినా చెట్లను నరకాల్సిన పరిస్థితి ఉండదని పేర్కొన్నారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా పంచాయతీ అధికారి, రహదారుల శాఖ ఉన్నతాధికారి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మరియు సంబంధిత మండల అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజేందర్, సతీష్, రవి, లక్ష్మి--రవి, గంగన్న, స్వామిరెడ్డి--కవిత, వంశీ తదితరులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ నేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట




## భారత్‌తో వన్డే సిరీస్‌కు ఇంగ్లాండ్ జట్టు ప్రకటన

భారత్‌తో జూలై 14 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డేల సిరీస్ కోసం ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు 16 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. హ్యారీ బ్రూక్ సారథ్యంలోని ఈ జట్టులో జేమ్స్ కోల్స్‌కు తొలిసారి చోటు దక్కగా.. జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్, అట్కిన్సన్, సాకిబ్ మహమూద్‌లు తిరిగి వచ్చారు. వన్డే ప్రపంచకప్ 2027 సన్నద్ధతలో భాగంగా రోహిత్, కోహ్లీ, బుమ్రా వంటి సీనియర్లతో బరిలోకి దిగుతున్న టీమిండియాకు ఈ సిరీస్ అత్యంత కీలకం కానుంది. ఈ నెలలో భారత్‌తో స్వదేశంలో జరగనున్న మూడు వన్డేల సిరీస్ ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు 16 మంది సభ్యులతో కూడిన జట్టును శుక్రవారం (జులై 3, 2026) ప్రకటించింది. ససెక్స్ ఆల్‌రౌండర్ జేమ్స్ కోల్స్‌కు తొలిసారిగా వన్డే జట్టులో చోటు దక్కింది. వన్డేలలో ఇంకా అరంగేట్రం చేయని ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్, గత ఏడాది నవంబర్‌లో చివరిసారిగా ఈ ఫార్మాట్‌లో ఆడిన జోఫ్రా ఆర్చర్‌లకు కూడా జట్టులో స్థానం లభించింది. ఈ ఏడాది ఆరంభంలో జరిగిన శ్రీలంక పర్యటనకు దూరమైన పేసర్లు గస్ అట్కిన్సన్, సాకిబ్ మహమూద్ తిరిగి జట్టులోకి వచ్చారు. హ్యారీ బ్రూక్ సారథ్యంలో ఇంగ్లాండ్ జట్టు భారత్‌తో తలపడనుంది. జనవరి–ఫిబ్రవరిలో శ్రీలంకలో పర్యటించిన 15 మంది సభ్యుల జట్టుతో పోలిస్తే, ఇంగ్లాండ్ 4 మార్పులు చేసింది. బ్రైడన్ కార్స్, జాక్ క్రాలీ, జేమీ ఓవర్టన్, ల్యూక్ వుడ్ స్థానంలో జోఫ్రా ఆర్చర్, అట్కిన్సన్, మహమూద్, కోల్స్ జట్టులోకి వచ్చారు. మరోవైపు టీమిండియా కూడా బలమైన జట్టును బరిలోకి దింపుతోంది. సీనియర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ సిరీస్‌లో ఆడనున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఈ సిరీస్ ద్వారా వన్డేల్లోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. దక్షిణాఫ్రికాలో జరగనున్న వన్డే ప్రపంచకప్ 2027 కోసం ఇప్పటికే సన్నద్ధత ప్రారంభించిన భారత్.. ఈ సిరీస్‌ను అందుకోసం సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని భావిస్తోంది.

## వైభవ్ ఇంకా వెయిట్ చేయించడం ఎందుకు?

ప్రపంచ క్రికెట్‌లో ప్రస్తుతం టీమిండియా యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ హాట్ టాపిక్‌గా మారిపోయాడు. ఐపీఎల్ 2026లో పరుగుల వరద పారించి.. హేమాహేమీ ప్లేయర్లను సైతం వెనక్కి నెట్టి ఆరెంజ్ క్యాప్ దక్కించుకున్న ఈ బుడ్డోడు.. ఇటీవల ముక్కోణపు సిరీస్‌లోనూ సత్తాచాటాడు. ఇదే జోరులో టీమిండియా టీ20 జట్టు నుంచి పిలుపు అందుకున్నాడు. అయితే జట్టులో చోటు దక్కించుకున్నప్పటికీ.. అతడికి ప్లేయింగ్ లెవెన్‌లో ఆడే అవకాశం రావట్లేదు. ఇటీవల ఐర్లాండ్‌తో ముగిసిన రెండు టీ20లు, ఇంగ్లాండ్‌తో తొలి టీ20లోనూ అతడు బెంచ్‌పైనే కూర్చున్నాడు. ఇదే విషయంపై సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ మాట్లాడాడు. ముఖ్యంగా అందరు ఆటగాళ్ల మాదిరిగానే అరంగేట్రం విషయంలో వైభవ్ సూర్యవంశీ కూడా వెయిట్ చేయాల్సి ఉంటుందని ఇటీవల టీమిండియా అసిస్టెంట్ కోచ్ డస్కాటే చేసిన వ్యాఖ్యలను డివిలియర్స్ వ్యతిరేకించాడు. ప్రస్తుతం అతడి ప్రదర్శన చూశాక.. ఇంకా వెయిట్ చేయించడం ఎందుకని ప్రశ్నించాడు. “వైభవ్ సూర్యవంశీని ఎప్పుడు భారత తుది జట్టులోకి తీసుకుంటారు? ఐర్లాండ్‌తో సిరీస్ అతడికి మంచి అవకాశంగా ఉండేది. కానీ అతడిని ఆ సిరీస్‌లో ఆడించలేదు. ఇది దురదృష్టకరం. సూర్యవంశీ కూడా ఇతర ఆటగాళ్ల మాదిరిగానే అరంగేట్ర ప్రక్రియను అనుసరించాల్సిందేనన్న భారత కోచ్‌తో నేను విభేదిస్తున్నాను. ఐపీఎల్‌లో అతడి ఆటను చూశాక.. ఇంకా అతడిని వెయిట్ చేయించడం ఎందుకు? వైభవ్‌ను ఐర్లాండ్‌పై ఆడిస్తే బాగుండేది. కాస్త అనుభవం కూడా వచ్చేది కదా” అని ఏబీ డివిలియర్స్ వ్యాఖ్యానించాడు. మరోవైపు టీమిండియా ఓపెనర్ సంజూ శాంసన్ ఇటీవల దారుణంగా విఫలం అవుతున్నాడు. ఐర్లాండ్‌తో 2 మ్యాచ్‌లు, ఇంగ్లాండ్‌తో తొలి టీ20లో సింగిల్ డిజిట్‌కే పెవిలియన్ చేరిపోయాడు. దీంతో అతడి ప్లేసులో వైభవ్‌కు రెండో టీ20లో చోటు ఇవ్వాలనే డిమాండ్‌లు పెరిగిపోయాయి. అయితే మరికొందరు మాత్రం.. సీనియర్లను తప్పించి కుర్రాడిని ఇప్పుడే ఆడించొద్దని సూచిస్తున్నారు. మరి రెండో టీ20లో అతడికి చోటు ఉంటుందా.. మరోసారి బెంచ్‌కే పరిమితం కావాల్సి వస్తుందా? అనేది తేలాల్సి ఉంది.



## మరోసారి సెమీస్‌లో ఓడిన సౌతాఫ్రికా

దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టుకు ఐసీసీ టోర్నీల్లో అస్సలు కలిసిరావడం లేదు. పురుషులతో పాటు మహిళల జట్లను కూడా దురదృష్టం వెంటాడుతోంది. లీగ్ స్టేజ్‌లో అదరగొట్టడం, తీరా నాకౌట్‌కు వచ్చాక తేలిపోవడం ఆ జట్టుకు పరిపాటిగా మారిపోయింది. గత కొన్నేళ్లుగా ఆ జట్టు పరిస్థితి ఇలానే ఉంది. అందుకే ఆ జట్టుకు ‘ఛోకర్స్’ అనే ముద్ర పడింది. ప్రస్తుతం జరుగుతున్న మహిళల టీ20 ప్రపంచకప్ 2026లోనూ సౌతాఫ్రికా అలాంటి ప్రదర్శనే చేసింది. లీగ్ స్టేజ్‌లో భారత్‌ను ఓడించి.. సెమీస్ చేరిన ఆ జట్టు.. తీరా సెమీఫైనల్‌లో తడబడింది. ఇంగ్లాండ్ చేతిలో ఓడిపోయి టోర్నీ నుంచి మరోసారి నిరాశగా వెనుదిరిగింది. ఐసీసీ ప్రపంచకప్‌ను ముద్దాడాలనే దక్షిణాఫ్రికా మహిళల జట్టు కల 1997 నుంచి నేటికీ కలగానే మిగిలిపోయింది. గత మూడు దశాబ్దాలుగా ఆ జట్టు ఎన్నోసార్లు టైటిల్ గెలిచే అవకాశానికి అత్యంత సమీపంలోకి వచ్చింది. కానీ చివర్లో ఒత్తిడిని అధిగమించలేక ప్రతిసారీ గుండెకోతనే మిగుల్చుకుంటోంది.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ నేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



## నాగార్జున వందో సినిమాలో టబూ

టాలీవుడ్ కింగ్ నాగార్జున కెరీర్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కనున్న 100వ సినిమాపై అభిమానుల్లో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. ఇటీవల అక్కినేని అఖిల్ నటించిన 'లెనిన్' ప్రీ–రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న నాగార్జున, తన మైలురాయి చిత్రం కింగ్100 కు సంబంధించిన అధికారిక అప్‌డేట్‌ను జూలై 10 తర్వాత వెల్లడిస్తానని ప్రకటించారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై సోషల్ మీడియాలో చర్చలు మరింత వేగం పుంజుకున్నాయి. ఇప్పటివరకు చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రాకపోయినా, ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న తాజా వార్తలు అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ టబూ కీలక పాత్రలో కనిపించనున్నట్లు, అంతేకాదు ఆమె ఈసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న ప్రధాన ప్రతినాయక పాత్రను పోషించే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. గతంలో నాగార్జున, టబూ కలిసి నటించిన సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీకి ప్రత్యేక అభిమానులు ఉన్నారు. అందుకే ఈసారి కూడా ఇద్దరూ జంటగా కనిపిస్తారని చాలామంది భావించారు. అయితే తాజా ప్రచారం ప్రకారం, టబూ ఈ చిత్రంలో హీరోయిన్‌గా కాకుండా నాగార్జునకు ఎదురుగా నిలిచే ప్రధాన ప్రతినాయకురాలి పాత్రలో నటించనున్నట్లు సమాచారం. ఈ వార్త నిజమైతే, ఇద్దరూ తొలిసారి పూర్తిగా భిన్నమైన పాత్రల్లో తలపడే అవకాశం ఉంటుంది. తండ్రి–కూతురు మధ్య సాగే భావోద్వేగ కథ ఈ సినిమాకు ప్రధాన బలంగా ఉండనుందని టాక్. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తుండగా, యువ నటి సుష్మిత భట్ కీలక పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించేందుకు మేకర్స్ ఇప్పటికే పలుమాసాలుగా సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. టైటిల్, నటీనటులు, ఫస్ట్ లుక్, షూటింగ్ అప్‌డేట్స్ వంటి కీలక విషయాలపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.





## డ్రాగన్ మూవీలో పవర్‌ఫుల్ రోల్‌లో ఎన్టీఆర్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ , సంచలన దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో తెరకెక్కుతున్న హై–వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్'. ఈ మోస్ట్ అవైటెడ్ కాంబినేషన్ కోసం నందమూరి అభిమానులతో పాటు యావత్ సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా, వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ ఎలివేషన్స్, ఎన్టీఆర్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ కలబోసి వస్తున్న ఈ సినిమాపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఈ సినిమా అప్‌డేట్స్ కోసం వేచి చూస్తున్న ఫ్యాన్స్‌కు దర్శకుడు ప్రశాంత్ నీల్ ఒక అదిరిపోయే యాక్షన్ ఎపిసోడ్‌ను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో వచ్చే ఇంటర్వెల్ బ్లాక్ యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను థియేటర్లలో సీట్ల నుంచి లేచి నిలబడేలా చేస్తాయని సమాచారం. అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా, వారిని పూర్తిగా దృష్టిలో పెట్టుకుని ప్రశాంత్ నీల్ ఈ భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా డిజైన్ చేశారట. ఈ ఇంటర్వెల్ ÷ట్‌లో తారక్ విధ్వంసక నటన, సరికొత్త యాక్షన్ స్టంట్స్ నెక్స్ట్ లెవెల్‌లో ఉండబోతున్నాయని టాక్.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434